
## మనుషుల్ని ప్రేమించడమే మనసులోని అస్వస్థత లన్నిటికీ మందేమో !

దారో అడ్డంవచ్చిన కాళ్ళన్నీ తొక్కేసుకుంటూ, అడ్డంగా వున్నవాటిని తోసేసుకుంటూ ఎలాగైతేనేం లోపలికొచ్చిపడ్డాను.

# నేను నా జీవితం

భమిడిపాటి జగన్నాథరావు



కుని వాళ్ళిద్దరూ మరింత ముడుచుకు కూచునేలా వుండి వుండాలి నా చూపు. మాసిపోయి చిరుగులు పట్టిన గుడ్డలూ వీళ్లానూ కూలీ చేసుకునే వాళ్ళలా వున్నారు. కూలి వెతుక్కోడానికి ఎక్కడకో పోతున్నట్టున్నారు.

నా చిరాకు నాకు సుఖంగా కూర్చోడానికి వీలైనాసరే - తగ్గలేదు.

'హమ్మయ్య!' అనుకుంటూ చుట్టూ చూస్తినిగదా! అన్ని సీట్లూ నిండిపోయి వున్నాయి.

బస్ కోసం పడిన బెంగ స్థానాన్ని సీటు భర్తీ చేసింది. నేను సీటుని భర్తీ చేయడం కోసం ఎవడేనా అనామకుడు కన్పిస్తాడా? అని వెదుకుతున్నాను.

సీటు మాటేమోగాని హఠాత్తుగా నేను యెదుటి సీట్లో తాతగారి వడిని భర్తీ చెయ్యవలసినంత కుదుపుతో బయల్దేరింది బస్.

కండక్టర్ మొండికెత్తిన ఎడ్ల మందని అదలిస్తున్నట్టు ముందుకు నించుండిపోయిన ప్రయాణీకుల్ని వెనక్కి తరుముతూ అదిలిస్తూ తను మాత్రం ముందుకు తేలేదు.

నేను ఇలా ఈ బస్‌లో నిలబడిపోవడం నాకు చాలా అవమానంగా వుంది.

సీటు దొరకలేదని మహా బెంగగా వుంది.

నాకు అవసరమైనప్పుడు నేను నా మొహానికి తగిలించే నవ్వు అతుక్కుని కండక్టర్‌కేసి చాలా పరిచయమున్నట్టు చూశాను.

ఏవనుకున్నాడో ఏమో? ఇద్దరాడవాళ్ళున్న సీట్లో పిల్లల్ని లేపి, ఆ ఆడవాళ్ళని కసిరి "కూర్చోండి సార్" అన్నాడు.

హఠాత్తుగా నాకు అది బస్ అని— అప్పటిదాకా సీటు దొరక్క నించున్నానని మరపుకొచ్చేసింది. నా మామూలు ధోరణిలో ఆఫీసర్‌లా కూచోబోతూంటె గుర్తు చేసింది. సగమే ఆన్చడానికి వీలున్న సీటు.

"చర్" మని చిరాకొచ్చేసింది. పక్కకి చూశాను. పక్కనున్న ఆరేళ్ళ పిల్లాడిని గబుక్కున వళ్ళో కూచోబెట్టు

సీటు దొరికినా నాకు గొప్ప చిరాగ్గా వుంది.

ఛీఛీ! వీళ్ళ పక్కన కూచోడమేమిటి-? గబుక్కున - బస్సంతా చూశాను ఎవరైనా నా అవస్థచూసి నవ్వుకుంటున్నారేమోనని. ఎవరూ నన్ను పట్టించుకోడంలేదని నమ్మకం కుదిరాక, బొత్తిగా నన్నెవరూ పట్టించుకోడంలేదని, గుర్తించడం లేదని- నా ఆఫీసర్ హోదాలో తట్టి అతి నిర్లక్ష్యంగా కూచోవాలని ప్రయత్నం చేశాను.

బస్ కదుల్తూన్నా గాలి తగలడంలేదు నాకు. చాలా ఉక్క. ఆ కార్నర్ సీట్‌లో కూర్చున్న డిగ్రీ కాలేజీ స్టూడెంటు వేషం

వేసిన ఆ జులపాలగాడు వాడి పోజంతా నాకే కొట్టేస్తున్నట్టు కూచున్నాడు.

వెధవపోజూ వీడూనూ! పుట్టడమే కార్నర్ సీట్‌లో పుట్టినంత అలవాటుగా— ఆ వెనక్కి వాలిపోవడమూ. అదీనూ! పైగా ఆ ఎడంచేత్తో ఆ జులపాలు సర్దుకోడం ఒకటి.

అప్రయత్నంగా నా చేయి తలమీదకు పోయి. బట్టతల చేతికి తగలడంతో యెవరూ చూడకుండా చేయి ఛప్పున తీసేసి దాచేసుకున్నాను.

అలా ఆ కార్నర్ సీట్ కుర్రాణ్ణి చూస్తున్నకొద్దీ నా అస్తిమితం యెక్కువై పోతున్నట్టు అనిపిస్తోంది.

నాకు చెడ్డ ఉక్కగా అనిపించేస్తోంది.

ఇందాకట్నుంచి సన్నగా వినిపిస్తున్న గొడవ మెల్లిగా పెద్దదయింది. నెప్పిపెడుతూన్నా మెడ వెనక్కితిప్పి చూసిన నేను మెడ నెప్పి మరిచిపోయాను. మధ్య వయసులో వున్న మొగుడూ, పెళ్ళాం— ఇంటికీ, బస్‌కీ తేడా తెలీనంత పారవశ్యంలో వున్నారు. మొహాలు గంటు పెట్టుకుని కక్ష తీర్చుకుంటున్నట్టు దెబ్బలాడు కుంటున్నారు. నాకు గొప్ప సరదాగా వుందిగానీ - ఎంత సేపటికీ సంగతేవిటో తెలీపోయేసరికి విసుగొచ్చి. మెడనెప్పెట్టి ఇటు తిరిగిపోయాను.

సంగతేవిటో తెలీకుండా నాకు ఈ గోల భరించడం కష్టంగా వుంది. చివరికి తేలింది ఏవిటంటే బస్ టైం అయిపోయి - ఆ కంగారులో టైం లేక ఆవిడ భోజనం చెయ్యకుండా వచ్చేసిందిట. అది తెలిసి ఆయన ఆవిడను కసురుకోవడం సొంపు - అది.

ఇందులో అంత దెబ్బలాడుకోడానికేం వుంది? నాకేవిటో చిన్న ఆశాభంగం లాంటిది కలిగి మరీ ఉక్కగా. చిరాగ్గా అనిపించింది.

చిన్నవూరు, బస్ ఆగింది. నించొన్న పదిమంది దిగారు. హమ్మయ్య కాస్త వెలుగు, గాలి వచ్చాయి బస్‌లోకి అనిస్థిమితపడబోతున్నాను. ఓ ఇరవై మంది ఎక్కేశారు.

ఈలోగా ఆ జులపాలగాడు సోడా కొట్టించుకొని గడగడా తాగేస్తున్నాడు. వాడి ముందు సీట్లో కార్నర్ లో కూచున్న ఆ ముసిలిపీనుగ జంతికలు కొనుక్కుని జీవితానందం అంతా విరిచిన ఒకొక్కముక్క రూపంలోనూ నోటికి అందిస్తున్నాడు. పైగా పాడు ఖద్దరు గుడ్డలూ వీడూనూ.

ఈ ముగ్గురి సీట్లో ఈ మూల తగలడి

FOR A BRIGHT CAREER

Radio - TV - Audio ....... 6 June
Refrigeration
-Air Conditioning ........ 6 June
Electrician / Wiremen.... 6 June
Scooter mechanic ..... 6 June

6 months course with excellent faculty and practical training.
Suitable for matriculate or non-matriculates. with good English.
Become economically independent by learning a technical trade like many others who made their way through Datamatics way.
HOSTEL ACCOMMODATION AVAILABLE FOR OUT STATION CANDIDATES.
all the technical courses commence every 3 months

dc Datamatics corporation
Liberty Buildings, Bashirbagh, Hyderabad.

"వనితా జ్యోతి" చదవండి!

ఊరగాయలకు అమూల్యమైన నూనెలు
అగ్‌మార్కు కాబడిన
A. S. బ్రాండ్ పప్పు నూనె
మేన్షన్ బ్రాండ్ నువ్వుల నూనె

* ఊరగాయలను మెత్తబడనీయవు. * బూజు పట్టనీయవు.
* చాలాకాలము నిల్వయుండును. * అమితముగ రుచినికలుగజేయును

16, 4, 2 కేజీల డబ్బాలలో ప్యాకింగ్ చేయబడుచున్నవి.
ఇండియన్ గవర్నమెంట్‌వారి అగ్‌మార్క్ సీలునుగమనించికొనుడు

డిపోలు : * డా. ఉళక్కి స్ట్రీట్ తెనాలి. ఫోన్ : 150
* 1-3-166, రాజా మొదలియార్ స్ట్రీట్.
కలాసిగుడ, సికింద్రాబాద్. ఫోన్ : 76160

బళ్ళారి, గుంతకల్, విజయవాడ, ఒంగోలు, మద్రాసు, నంద్యాల. బరంపురం. కలకత్తా, జెంషెడ్‌పూర్, నాగపూర్‌లలో మాఏజెంట్లు కలరు.

Manufacturers స్థాపితం : 1911
అంబటి సుబ్బన్న & కో., సామర్లకోట
ఇండియాలో కెల్లా పెద్ద అగ్‌మార్కు జింజిలీ ఆయిలు ప్యాకర్సు



గతించినవారికి ఉన్నతాదర్శాలుండేవి. ఆదు నికులకున్నవి అభిప్రాయాలు మాత్రమే.

—హెచ్. హోసీ

* * *

నక్షత్రాల పరిమితి దాటకుండా ఎంత ఎత్తుకు ఎదిగినా ఎదిగినట్లు కాదు.

—యాంగ్

* * *

గుసగుసలే ఆడవాళ్ళ వయసు సరిగ్గా చెప్ప డానికి సాధనాలు.

—గోయత్

* * *

ప్రేమ చంద్రుని వంటిది. వృద్ధి చెంద నప్పుడు క్షీణిస్తుంది.

—సేగూర్

* * *

ఎవ్వరు అకుంఠిత దీక్షాపరులో వారినే విజయం వరిస్తుంది. ఎవ్వరు భీరువో అతడ్ని జీవితమే హరిస్తుంది.

—నెహ్రూ

* * *

మరణించిన గతాన్ని, రాబోవు భవిష్యత్ గురించి ఆలోచించకు. చేతిలోవున్న వర్తమా నాన్ని హాయిగా, తీయగా అనుభవించు.

—ఉమర్ ఖయాం

* * *

పిరికిపందలు సంఖ్యాబలం చూసుకొని మురిసిపోతారు. ధైర్యశీలురు ఒంటరిగా నిలబడి పోరాడతారు. అదే ఆత్మబలం.

—బాపూజీ

* * *

పడని వాడికంటే, పడి లేచిన వాడు గొప్ప వాడు. ఎందుకంటే వాడు గోతులు చూశాడు.

—ఎమర్సన్

సేకరణ :

ఆత్రేయపురపు శ్రీరామ్,

అంతర్వేదిపాలెం

పోయి. బైట ప్రపంచంతో నాకు సంబం ధాలు తెగిపోయినట్టనిపిస్తోంది. ఈ వెధవ సిటీలో ఇంక దేనికీ కుదరదు.

నాకు గాలి తగలడంలేదు - కార్నర్ సీట్ దొరికే ఆశ ఇంకలేదు.

దాహంగా వుంది - 'లిమ్కా' తాగలేక పోయాను.

నీరసంగా— అదో ఆకలిగావుంది. ఆఖ రికి జంతిక ముక్కలుకూడా దక్కేట్టులేవు.

నాకు-

మహ బెంగగా వుంది.

గొప్ప చిరాగ్గా వుంది.

చెడ్డ ఉక్కగా వుంది.

పరమ ఏడుపుగా వుంది.

నా చేతి నెవరో ముట్టుకున్నట్టయితే పక్కకి చూశాను. ఆ ఆరేళ్ళ పిల్లాడు నా చేతినున్న "ఎలక్ట్రానిక్"ని ముట్టుకొని చూస్తున్నాడు వెధవ మురికి చేతుల్తో.

"ఏయ్! ఈ పిల్లాడిని తియ్యండి. ఛీ ముట్టుకోకు."

కర్ఛీఫ్‌తో చేతినీ, గడియారాన్నీ తుడి చేసుకున్నాను.

ఈ వెధవ బస్‌లో నా ఖర్మేమిటో - ఈ దరిద్రుల పక్కన కూర్చోవలసివచ్చింది.

"ఏయ్! కొంచెం జరగండి."

అసహ్యంగా వుంది వీళ్ళతో మాటా డ్డానికి.

"ఈలుగా కూసోండి బాబూ! ఇకెంతో దూరం నేదు - మాం పైవూళ్ళోనే దిగి పోతాం" అంటూ వాళ్ళు ముడుచుకుని, ఒదిగి కూర్చున్నారు.

యిందాకట్నించీ అలాకూర్చోవద్దూ!"

మనసారా కసురుకున్నాక కొంచెం రిలీఫ్‌గా అనిపించింది. ఇందాకటినించీ చిరాగ్గా, విసుగ్గా, బాధగా వుండటానికి కారణం వీళ్ళే అనిపిస్తోంది.

ఈ మురికివాళ్ళు లేకపోతే హాయిగా ఆ మూల సీట్లో కూచుని జులపాల గాడి కంటే 'స్టైయిలిష్'గా 'లిమ్కా' తాగుదును. ఆ ముసిలి ఖద్దరు పంచెకంటే పరమానం దంగా జంతికలు నములునుగదా! అని పించి మళ్ళీ వళ్లు మండింది.

చెవిలో తిరిపెట్టి తిప్పుతోన్నట్టు ఒకటే గుర్రు. వెనక్కి తిరిగి చూస్తే ఇందాకటి మొగుడు పెళ్ళాం బుజం మీదికి వాలి పోయి గుర్రుకొట్టేస్తున్నాడు.

"అబ్బ!!" చేతిమీద ఏదో కుట్టేసి నట్టయింది. నెప్పి తలదాకా ఎక్కేసి ఇటు తిరిగిచూశాను. నా వళ్ళుమంట తారస్థాయికి చేరి ఆ ఆరేళ్ళ కుర్రాడి వీపు ఛెళ్ళుమని పించింది.

## ప్రియ సాత్రేకి

ఉండడం లేపోవడం
అనేవి లేవు
ఉన్నట్టూ లేనట్టూ
అనుకోవడం తప్ప
నేను నీకెంతో
నువ్వూ నాకంతే
అందుకే నీ గురించి నా
దుఃఖంలో నాకే నవ్వొచ్చే
కన్నీళ్ళు.

— షాయర్

"బుద్ధి లేదూ! మళ్ళీ ఈ వెధవని నా మీదకి వదిలేశారా?"

చెడామడా తిట్టి, మెల్లిగా చేతిమీద రాసు కుంటూ ఆయాసపడ్డాను.

"అబ్బ!"

నెప్పి యింకా తగ్గలేదు. నా చేతిమీద వెంట్రుకలు వత్తుగా వున్నచోట.

ఏవనుకున్నాడో కుర్రవెధవ ప్రాణం జిల్లార్చుకు పోయేలా లాగేడు.

ఛీఛీ— ఇలాటి వాళ్ళని అసలు బస్ యెక్క నివ్వ కూడదు. రెండు బాదేక కిక్కురు మనకుండా కూచున్నారు మురికి వెధవలు.

ఎండ తగ్గిపోయి చల్లబడింది - ఇప్పటి దాకా నా విసుగులో చూడనే లేదు. అసలు ఈ రోజు ఈ ప్రయాణమంతా ఇలానే ఏడుస్తోంది.

'జీప్' రిపేర్‌కు వెళ్ళకపోతే సుఖంగా వెళ్ళి వచ్చేదును ఈ పాటికి.

అసలు వెళ్ళే పని అవుతుందో? లేదో - ?

అద్దె కొంపలతో విసిగి విసిగి కింద ఉండే చిన్న డాబా వేశాను. బాగానే వుంది. కానీ రోజురోజుకీ బొత్తిగా ఇరుకని పిస్తోంది. పెద్దాడు "షటిల్ కాక్" ఆడు కోటానికికూడా సరిపోడంలేదు మన కాం పౌండ్" అని రోజూ గునుస్తూనేవున్నాడు.

పైగా అసలు బాధ ఇంకోటి. శల్యంలా సలిపేస్తోంది మనసులో గుచ్చుకుని.

ఎదురింటి లక్ష్మీనారాయణరావు ఈ మధ్యనే తన డాబామీద నాలుగు గదులు లేపేడు. పిసినిగొట్టు పీనుగు! కింద పోర్ష నంతా అద్దెకిచ్చేసి ఆపైన ఏడుస్తున్నాడు.

వాడు ఏడుస్తే బాధ లేదుగానీ తననీ ఏడిపిస్తున్నాడుకదా!

వీధిలోకి వస్తే చాలు వెధవ పోజూ -

వీడూనూ - ఆ బాల్కనీ లోంచి 'విష్' చేస్తాడు - నాకేదో వాడు పైనించి చెయ్యి అందిస్తున్నటు.

సాయత్రం కాస్త ఆరుబైట కూర్చుందా మంటే లేదు. ఆ పిట్టగోడకి కాళ్లుతన్ని బెటి కుర్చీలో సిద్ధం. వాడి కాళ్ళ కింద కూర్చున్నట్టుగా వుంటోంది తనకి.

ఎంత సేపూ?! వాడికంటే పెద్ద 'ఎత్తులు' వేయగలడు తను. పార్వతికి యివేమీ తెలియవు.

"ఎందుకిప్పుడు? ఎత్తలేని బరువు— ముందు అమ్మాయి పెళ్ళి చేద్దాం" అంటుంది పార్వతి.

ఈ ఆడ పీనుగుల్ని అసలు మాటాడ నివ్వకూడదు. మాటాడనిస్తే ఆలోచనలేని వాగుడు వాగుతారు. మగవాడి అభిజాత్యం కానీ, అహం కానీ వాళ్ళకేం తెలుస్తాయి? ఇళ్ళల్లో పడుండే'వాళ్ళ'కి.

ఆ కాంట్రాక్టర్ వెనకేసుకున్న బాపతు సిమెంటు బస్తాల కోసమేకదా ఈ ప్రయాణం. వాడిచేత అవి వాడి అద్దె లారీలోనే తన స్వంత ఇంటి పెరట్లో ఎలా వేయించాలో తనకు తెలుసు.

ఆ పని ఈ రోజు ఐపోతే రోజుల్లో లేపేస్తాను 'అప్‌స్టెయిర్'! వాడి బిల్సు చాలా రోజులుగా కదలకుండా పడున్నాయి. సిమెంట్ బస్తాలతో అవి పరుగు పందెం వేసుకుంటాయిట. ఆ మాటే చెప్పి బస్తాలు తెప్పించేయాలి.

ఆలోచిస్తుంటే టైం తెలీలేదు. సన్నటి చీకట్లు ముసిరాయి. బస్‌లో ఎవరి పోజ్‌లు స్పష్టంగా తెలీట్లేదు- బస్‌లో లైట్లు వెలగడం లేదింకా.

ఇంతలో మొహంమీద తగిలి వెనక్కిపోయింది పమిటచెంగు. మాసినదో, కాదో తెలీడంలేదు చీకటి మూలాన.

పమిటచెంగు తగిలిన వేపుకి తల తిప్పకుండానే చూశాను.

ఇందాకటినించీ ఆ కుర్ర వెధవల మూలాన చూడలేదు. ముప్ఫైఏళ్ళు వుంటాయేమో? ఇంకా చిన్నదేనా!? కాయకష్టం చేసిన వంటిమీంచి తగిలిన "గాలి" వార్త.

చూపులు తిప్పుకోవాలని తట్టలేదు.

అసహ్యం, చిరాకు, మురికి - అన్న మాటలు ఎప్పుడేనా విన్నానా? అనిపిస్తోంది.

మెల్లి మెల్లిగా కొంచెం కొంచెం ఆ పక్కకి జరగడం మొదలెట్టాను.నా జబ్బకీ ఆ పక్కనించి బలమైన జబ్బ తగుల్తోంది ఆవేపు నా 'పార్ట్' అంతా కదిపి, కుదిపేస్తున్నట్టుంది.

దొంగతనంగా అనుభవిస్తూన్న మత్తు

**WISH TO SEEK ADMISSION INTO**

**B. E/B. Tech./M. B. B. S.**

JNTU/OSMANIA/REC-WARANGAL/AP MEDICAL COLLEGES
FOR SURE SUCCESS JOIN ENTRANCE COACHING IN

**INSTITUTE OF SCIENCE & TECHNOLOGY**

[Member, Indian Society for Training & Development]
Saraswathi Theatre Junction, VISAKHAPATNAM-530 020

**CLASSES : 24-5-80 to 8-7-80 (45 days)**

Total Coaching Fee : Rs. 200/- Total Hostel Fee : Rs. 340/
Coaching Fee Concession is available to S C/S T Candidates
Separate Hostels for Boys and Girls

**C.K. Haranadha Rao,**
B.Sc., M.Tech., M.I.A.E., M.I.S.T.D., M.I.I.W., M.I.S.T.E., M.I.S.E.,
DIRECTOR.

**ఋణం**

వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం, షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆపైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోన్ : 395126

**SUPREME CORPORATION (BANKERS)**
F-15 "EVEREST" 7th Floor, Near Famous cine laboratory,
Tardeo Road, BOMBAY-400 034.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో.

జూన్ 1వ తేదీ వెలువడుతోంది!
ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి మండలి ప్రచురణ

**విద్యార్థి వాణి**

రాష్ట్రంలోని వివిధ కళాశాలల విద్యార్థుల నుంచి కథానికలు, కవితలు, కార్టూన్లు, వ్యాసాలు, సూచనలు ఆహ్వానించబడుతున్నవి.

మీ రచనలని వెంటనే : సంపాదకుడు, విద్యార్థి వాణి
ఫోన్ : 63338, 1-1-214/A, చిక్కడపల్లి, హైదరాబాదుకు పంపండి.

| టి. సుబ్బరామిరెడ్డి | శ్రీమతి డి. సీతాపద్మరాజు, | బి. ఎ. వి. కౌండిల్య |
| --- | --- | --- |
| ఛైర్మన్ | పబ్లిషర్ | గౌ॥ కార్యదర్శి |

**తెల్ల మచ్చల వైద్యం**

వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి



తెల్ల మచ్చల నుండి విముక్తి పొందిన వేలకొలది రోగులు నుండి ప్రశంసలు అందినవి. అది అంతి ప్రశంసలు పొందగా కాని ఏమిటంటే ట్రీట్‌మెంట్ మొదలవ్వగానే మచ్చం యొక్క రంగు మారి పోవడం మొదలవుతుంది. మరియు క్రమంగా చర్మం యొక్క రంగు వస్తూ ఉంటుంది. ఒక్కసారి సేవించిన తరువాత అది ఎంత బాగా పనిచేస్తుందో చూడండి. నిరాశ చెందిన వేలకొలది రోగులు ఈ చెడు జబ్బు నుండి విముక్తి పొందారు ఇంకా పొందుతూ ఉన్నారు. ప్రచారం కోసం ఒక ప్యాకెట్ మందును ఉచితంగా ఇస్తూ ఉన్నాం. మీరు అనేక విధాలుగా నిరాశ చెంది ఉంటారు ఒక్కసారి వాడి చూడండి. ఎక్కడెక్కడ మచ్చలున్నాయో ఎంత పెద్దవో లేదా ఎన్ని రోజుల నుండి ఉన్నాయో మొదలగున వివరాలను వ్రాయండి.

ఈ వైద్యంకోసం మందును ఎవరైనా చేయవచ్చును విశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి. **BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)**

అది- అని నాకు తెలీడంలేదు- అనుకోకూడదు. ఆ మత్తు నా కళ్ళలోంచి బయట పడిపోతుందేమోనని కళ్ళు మూసుకున్నాను.

నెమ్మదిగా నా చేతిని ఎలక్ట్రానిక్ వాచ్ పెట్టుకున్న కుడిచేతిని జరుపుతూ, నా మోచేతిని, ఆ పొత్తికడుపుకు తగిలీతగలనట్టుగా—

'ధాం' - అన్న చప్పుడు.

ముందుకు పడ్డంతో ఉలిక్కిపడి కళ్ళు తెరిచేను. బస్ అద్దాల్లోంచి భూతంలా ఎదురుగా పెద్దలారీ. అంతే. ఇంకేం తెలియదు.

"ఎక్కడున్నాన్నేను?" తలమీద లక్ష్మీనారాయణ డాబామీది గదులు నాలుగూ మోస్తున్నట్టుంది. బద్దలై పోతోంది తల. నా కళ్ళెవరో చేతులతో నొక్కేస్తున్నట్టుంది. వాళ్ళ చేతుల్ని లాగేసి కళ్ళు తెరవాలని వుంది.

హామ్మయ్య! మెల్లిగా కళ్ళు తెరవగలుగుతున్నాను.

ఇదేవిటి? ఎవరు? ఎవరి వళ్ళో వున్నాను నేను?

చట్టున లేవబోయాను.

"వద్దు- వద్దు- లేవకండి. కూర్చోలేరు బాబూ లేసి."

మెల్లిగా కళ్ళెత్తి చూశాను. బస్సంతా లైట్ల వెలుతురు. ఒకటే కలకలం. అంతా తెలుస్తోందిప్పుడు.

ఆ మురికిబట్టల మనిషి వళ్ళో నేను. తల నెమ్మదిగా తడుముకున్నాను.

"కొంచెం పెద్ద దెబ్బే తగిలాంది. రగతం కడ్డంలేదని మావే కట్టుకట్టేవు"

మెల్లిగా తలతిప్పి చూసుకున్నాను. కట్టుకట్టగా మిగిలిన గుడ్డ పక్కకి వేళ్ళాడుతోంది. నా మొహం మీద గాలికి వాలి నా మనసుని మురికి చేసిన ఆమె మురికిపమిట చెంగు చించి చింపిన ముక్క.

నెమ్మదిగా లేచి కూచున్నాను. బస్‌లో ఇంచుమించు అందరూ ముఖాలు, గడ్డాలు, ముక్కులూ చితికిన వాళ్ళే కొద్దిమంది తప్ప. వీళ్ళిద్దరూ ఆ కొద్ది మందిలో వాళ్ళే.

దెబ్బలు తగిలిన వాళ్ళందరూ సేద తీరుతున్నారు తమ వాళ్ళతో కలిసి. నేనే ఇలా వంటరిగా ప్రయాణిస్తున్న వాణ్ణనుకుంటా.

ఆ పిల్ల పాపం చిరిగిన తన పాతచీర కూడా నా కోసం చింపేసిందే- అనిపించి ఆ పిల్లమీద కాక నామీద నాకే జాలి వేసింది. ఈ అనిపించడం కూడా నా మనసుకి కొత్తగా తోస్తోంది.

ఈ పిల్ల యింత దయ ఎలా చూపించగలిగింది? అంత అసహ్యించుకున్నాను గదా! ఏమీలేని ఈ బీదపిల్ల. దొంగతనంగా తాకడానికి అంత యాతన పడ్డానని తెలీదా? తెలిసీ ఎంత నిస్సంకోచంగా ఆ వడిలో పడుకోబెట్టుకుంది ఈ తెలివి తప్పిన నన్ను.

నా తలమీద బరువంతా దిగిపోయినట్టూ నాకింక తెలివి వచ్చేసినట్టూ అనిపించింది.

నా బస్సు ప్రయాణానికీ, నా జీవిత ప్రయాణానికీ ఏమీ తేడా లేదన్నది నాకు తెలివొచ్చాక తెలిసిన మొదటి విషయం.

ఇప్పుడు నా మనసునిండా ఎన్నడూ ఎరగని ప్రశాంతి.

ఈ పిల్లకి ఎలా కృతజ్ఞత చెప్పుకోను? అసలు కృతజ్ఞతా భావం ఇంత నైసర్గికంగా నా మనసుని తాకడమే గొప్ప ఫ్రెష్‌గా వుంది.

ఎంత సామాన్యమైన చీరనైనా మళ్ళీ కొనుక్కోలేని వీళ్ళ 'లేమి', నన్ను ఆదుకోవడంలో వాళ్ళకి తట్టలేదు. నాకు తగిలిన ఆ భావం నన్ను- బలంగా పట్టుకొని వున్న - దేన్నించో విడదీస్తున్నట్లనిపించింది.

నా మనసులో చిరునవ్వు వెలిగింది. ఆ వెలుగు నా మొహంలో ప్రతిఫలిస్తోందని నాకు తెలుస్తోంది. అంత గొప్ప హాయిగా నిజంగా నవ్వగలుగుతున్న నన్ను నేను చూసుకోవాలన్న గొప్ప ఆతురత- నాకు గొప్ప బలాన్ని ఇస్తోంది.

నన్ను నేను చూసుకోడం ఎందుకు? నేనేవిటో ఎలావుంటే ఆ చిరునవ్వు నాలో వెలుగుతుందో తెలిశాక.

ఇప్పుడు సిమెంటు బస్తాలు, లక్ష్మీనారాయణరావు ఏవీ తాకడంలేదు-నా ఆలోచనని. ఈ క్షణం యెంతహాయిగా వుందీ?!

అందుకే పార్వతి యెప్పుడూ అంత నిర్మలంగా వుంటుంది- ఈ డబ్బు కంపు కొట్టే నన్నుకూడా భరిస్తూ.



ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలనైనా సరే వాని రంగు మరియు విరమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపెదము: వెంటనే వ్రాయండి: Address

GAUTAM CHIKITSALAYA (S-DD)
(P.O.) KATRI SARAI (GAYA)

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయనవసరంలేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనములకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు:

రాజ్యలక్ష్మి క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700, 1010.

SUVARNA

వార్తలకు, వ్యాఖ్యలకు
"ఆంధ్ర జ్యోతి"
దిన పత్రికనే చదవండి.

తెల్ల వెంట్రుకలు

భారతదేశంలో ప్రఖ్యాతిగాంచిన మా ప్రత్యేకమైన సువాసనగల నూనె వాడిన౦దువల్ల తెల్లని లేదా నెరసిన వెంట్రుకలు నల్లగా మారనిచో సొమ్ము వాపసు చేయబడును: మూడు సీసాల పూర్తి కోర్సు ధర రు. 30/- ఇంగ్లీషు లేదా హిందీలో ఉత్తరం వ్రాయండి. మరియు అడ్వాన్సుగా పోస్టేజి కోసం 10 రూపాయలు పంపండి. చిరునామా :

BIMLA AYURVED BHAWAN
P.o. Lal Bigha (NAWADA)